



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 28 జూలై 2025 9 పేజీలు


## భూ భారతీ
# అర్జీలపై కసరత్తు..!






- శరవేగంగా.. భూ దస్త్రాల పరిశీలన
- ఆగస్టు 15లోగా పరిష్కరించాలని ఆదేశాలు
- తలమునకలైన అధికార యంత్రాంగం

2లో

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతీ చట్టం అమలులోకి తీసుకు వచ్చిన విషయం తెలిసిందే.. అనంతరం గ్రామాల వారీగా భూ భారతీ రెవెన్యూ సదస్సులు కూడా ఏర్పాటు చేసింది. అయితే ఆగస్టు 15 నాటికి భూ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం ఆ దిశగా చర్యలు ముమ్మరం చేశారు.

## బీసీల ముసుగులో
# ముస్లిం రిజర్వేషన్ల కుట్ర

- బీసీలకు పూర్తి న్యాయం లేకపోతే ఉద్యమమే
- వైద్య రంగానికి మోదీ ప్రాధాన్యత
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీసీ డిక్లరేషన్ పేరిట ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించే కుట్ర సాగుతోందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రూ. 23.75 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్ యూనిట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ హక్కుల పేరిట ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ కుట్రను అడ్డుకోకపోతే అది దేశవ్యాప్తంగా వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. "తెలంగాణలో హిందువులను మైనారిటీలుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముస్లిం ఓట్ల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీసీలను నెపంగా మోసం చేస్తున్నాయి," అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసినపుడే మద్దతు ఉంటుందన్నారు. లేదంటే బీసీ జాబితాలో ముస్లిం రిజర్వేషన్ల తొలగింపు వరకు ఉద్యమం సాగుతుందని స్పష్టం



(మిగతా 2లో)

## రాజన్న కోడెల సంరక్షణపై
# ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**సూర్య వేములవాడ**

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- 85 జతల కోడెల పంపిణీ
- వన మహోత్సవంలో కొబ్బరి మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

2లో



# సినీ ఫక్కీలో భారీగా గంజాయి రవాణా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

- చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు
- 21లక్షలు విలువ చేసే గంజాయి పట్టివేత
- వివరాలు వెల్లడించిన పెద్దపల్లి డిసిపి కరుణాకర్

2లో



# భూ భారతీ అర్జీలపై కసరత్తు..!

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**
కాల్వ శ్రీరాంపూర్ మండలంతోపాటు పెద్దపల్లి జిల్లాలోని పలు మండలాల్లో భూభారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ శరవేగంగా కొనసాగుతోంది. మండల తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర రావు రెవెన్యూ సిబ్బందితో కలిసి దరఖాస్తుల పరిశీలన కోసం కసరత్తు ముమ్మరం చేస్తున్నారు. దరఖాస్తులు ఆధారంగా ఫిర్యాదులు సమర్పించిన రైతులతోపాటు సమీపంలోని రైతులకు నోటీసులు కూడా ఇచ్చారు. సదరు దరఖాస్తుదారులు అందిస్తున్న దస్త్రాలను రెవెన్యూ కార్యాలయాల్లో సరిపోల్చుకొని అవసరమైన చర్యలు చేపట్టే పనిలో నిమగ్నమయ్యారు. అనంతరం క్షేత్రస్థాయిలో వాస్తవికతను పరిశీలిస్తూ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు.

**- సాదాబై నామాలే అధికం.**
మండలంలో అధికారులు స్వీకరించిన దరఖాస్తుల్లో సగానికి పైగా సాదాబైనామాకు సంబంధించిన దరఖాస్తులే ఉన్నాయి. ఈ అంశం కోర్టు పరిధిలో ఉండడంతో ప్రస్తుతం వాటిని పరిశీలించి ఆమోదయోగ్యమైన వాటిని గుర్తిస్తున్నారు. అసైన్డ్ భూములు గిరిజన గిరిజనేతర భూ వివాదాల సమస్యల దరఖాస్తులు సైతం అధికంగా ఉండటంతో వాటిని పరిశీలించి పక్కన పెడుతున్నట్లు సమాచారం. ప్రభుత్వ ఆదేశాల మేరకు వీటిపై నిర్ణయం



తీసుకోనున్నట్లు తెలుస్తోంది. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పంద్రాగస్టు నాటికి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

**- తక్షణ పరిష్కారా దిశగా ప్రత్యేక దృష్టి.**
మండల స్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. మిస్సింగ్ సర్వే నెంబర్లు, మ్యుటేషన్ లు వివరాల సేకరణ విస్తీర్ణంలో మార్పులు పట్టా భూమి ఉండి నిషేధిత జాబితాలో చేరిన వాటిపై దృష్టి సారిస్తున్నారు. తహసిల్దార్ తోపాటు ఆర్ఐ లు ఇతర సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిస్తున్నారు. రైతులు అభిప్రాయాలు సేకరిస్తూ హద్దులను పరిశీలించి అక్కడికక్కడే పటం గీస్తున్నారు. తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం కానివి ఆర్డీఓ లకు నివేదిస్తున్నారు. అక్కడ పరిష్కారానికి నోచుకోకుంటే కలెక్టర్ లాగిన్ కు చేరవేస్తున్నారు.

**- పరిశీలన ప్రక్రియ వేగవంతం.**
గ్రామాల్లో జూన్ 3 నుంచి 20 వరకు సదస్సులు నిర్వహించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో భూభారతిలో 24 గ్రామ పంచాయతీల పరిధిలో 1380 దరఖాస్తులు స్వీకరించారు. వీటిని కేటగిరీలుగా విభజించి ఆన్లైన్ చేశారు దరఖాస్తు దారులకు నోటీసులు జారీచేసి ప్రస్తుతం వీటి పరిశీలన ప్రక్రియ చెరవేగంగా నిర్వహిస్తున్నారు. పరిష్కారానికి వీలైన దరఖాస్తులను ఆమోదిస్తూ పరిష్కారానికి వీలుకాని వాటిని తిరస్కరిస్తున్నారు. అందుకు గల కారణాలను దరఖాస్తుదారులకు వివరిస్తున్నారు.

**భూ సమస్యల పరిష్కారానికి కృషి.**
**- పుల్లూరి జగదీశ్వర్ రావు, తహసిల్దార్, కాల్వ శ్రీరాంపూర్.**



భూభారతిలో వచ్చిన దరఖాస్తులను శరవేగంగా పరిశీలిస్తున్నాం. ఆగస్టు 15లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7, 8 వరకు పనిచేస్తున్నాం. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు రైతులు నేరుగా తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు చేసుకోవాలి. సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తున్నాం.

# సినీ ఫక్కీలో భారీగా గంజాయి రవాణా

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**
మాదకద్రవ్యాల రవాణాపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుందని పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. కరుణాకర్ తెలిపారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని మంథని ఫ్లైఓవర్ వద్ద ఆటోలో రవాణా చేస్తున్న 41.88 కేజీల గంజాయిని పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణరావు సిబ్బంది తో కలిసి పక్కా సమాచారంతో వలపన్ని పట్టుకున్నట్లు డిసిపి తెలిపారు. పెద్దపల్లి సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. భూపాల్ పల్లి జిల్లా ఘన్పూర్ మండలం బసవరాజు పల్లి గ్రామానికి చెందిన అంగడి సాంబయ్య (32) బిల్డింగ్ సీలింగ్ పనులు చేస్తూ జీవిస్తుండేవాడు. దాని ద్వారా వచ్చిన డబ్బు తన అవసరాలకు, జల్సాలకు సరిపోకపోవడంతో గంజాయి అమ్మాలని ఉద్దేశంతో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రమేష్ అనే వ్యక్తి సహాయంతో ఛత్తీస్గడ్ రాష్ట్రంలోని సుకుమ జిల్లా నుండి తక్కువ ధరకు 41.88 కిలోల ఎండు గంజాయి కొని ఆటో (%టూ 24%4820) లో సినీ ఫక్కీలో ఆటో క్రింది భాగాన అమర్చి దానిని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో అమ్మేందుకు తీసుకు వస్తున్న క్రమంలో పెద్దపల్లి పోలీసులు పక్క సమాచారంతో మంథని ఫ్లైఓవర్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. నిందితుడి వద్ద లభించిన ఎండు గంజాయి విలువ 20,94,000 లక్షలు ఉంటుందని గంజాయి, ఆటో తోపాటు నిందితుడు వద్ద నుండి సెల్ ఫోన్ రికవరీ చేసినట్లు తెలిపారు. చాక చక్యంగా నిందితుడిని పట్టుకున్న పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణరావు, నరేష్, కోటేశ్వర్, హెడ్ కానిస్టేబుల్ స్వామి, అనంతరెడ్డి, కానిస్టేబుల్ ప్రభాకర్, సతీష్, రాజు, అనిల్ కుమార్ లను డీసీపీ ప్రత్యేకంగా అభినందించి రివార్డు అందజేశారు.

**- గంజాయి రవాణా పై నిరంతరం నిఘా..**
గంజాయి రవాణా పై పోలీసుల స్పెషల్ ఫోకస్ నిరంతరం ఉంటుందని పెద్దపల్లి డిసిపి పి.




కరుణాకర్ అన్నారు. మాదగద్రవ్యాల వ్యసనం ఎన్నో కుటుంబాల్లో కల్లోలం రేపుతోందని, విద్యార్థులను, యువతను టార్గెట్ చేసుకొని గంజాయికి బానిస చేస్తూ వాళ్ళ జీవితాలను చిత్తు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. తల్లితండ్రులు సైతం తమ పిల్లల నడవడికపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని సూచించారు. కుటుంబం తీసుకునే జాగ్రత్తతో పిల్లలు చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా వారి కళలను సహకారం చేసుకునే దిశగా అడుగులు వేయవచ్చని అన్నారు. గంజాయి మత్తులో నేరాలకు పాల్పడే అవకాశం ఉందని దానిని అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.

# రాజన్న కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**సూర్య, వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాల నుంచి రైతులు తీసుకున్న కోడల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ లో ఉన్న వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని 85 జతల కోడెలను 170 జీవాలను అర్హులైన రైతులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని



పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కోడెల స్థితిగతులపై ఆరా తీస్తారని తెలిపారు. కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**- వన మహోత్సవంలో భాగంగా**
వన మహోత్సవంలో భాగంగా గోశాల ఆవరణలోని రోడ్డు వెంట కొబ్బరి మొక్కలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి నాటారు. అనంతరం గోశాలలో పరిశీలించి.. అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ రాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈఓ రాధాభాయి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తదితరులు ఉన్నారు.

## బీసీల ముసుగులో ముస్లిం రిజర్వేషన్ల కుట్ర

**(మొదటి పేజీ తరువాయి)**
చేశారు. మోదీని కన్వర్టెడ్ బీసీగా విమర్శిస్తున్న రాహుల్ గాంధీ తన మతాన్ని, కులాన్ని స్పష్టం చేయాలన్నారు. "రాహుల్ తల్లి క్రిస్టియన్, తాత ముస్లిం నుండి విడిపోయిన పార్సీ మతానికి చెందినవాడు. అందుకే ఆయన హిందుత్వంపై విషం కక్కుతున్నాడు" అని విమర్శించారు. ప్రధాని మోదీ వైద్య, విద్యా రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, యూపీఏతో పోలిస్తే మూడు రెట్ల నిధులు కేటాయించారని బండి సంజయ్ పేర్కొన్నారు. కరీంనగర్ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం ఇందుకు నిదర్శన మన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పెద్దమ్మ గుడిని కూల్చడం దుర్మార్గమని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చర్యకు పాల్పడిందన్నారు. ముస్లిం ఓట్ల కోసం హిందూ సంప్రదాయాలను తుర్లుతున్నారని విమర్శించారు. బాధ్యులను వెంటనే సస్పెండ్ చేయకపోతే హిందువుల ఆగ్రహాన్ని చూస్తారని హెచ్చరించారు. బీజేపీలో బీఆర్ఎస్ చేరే ప్రసక్తే లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. సీఎం రమేశ్ చెప్పిన మాటలు నిజమని, కేటీఆర్ వాటిని ఖండించే ధైర్యం ఉందా అని సవాల్ విసిరారు. "సీఎం రమేశ్‌ను రప్పించి బహిరంగ వేదిక ఏర్పాటు చేస్తాను. డేట్, టైమ్ ఫిక్స్ చేసి చర్చకు రావాలని కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా," అని తెలిపారు. మోదీతో పాటు బీజేపీ నేతలపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం సాగిస్తున్నారని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. "కేటీఆర్... ఇకపై దుష్ప్రచారం చేస్తే మా కార్యకర్తలు ఎక్కడికక్కడ అడ్డుకుంటారు" అని స్పష్టంగా చెప్పారు.

## పదోన్నతి పొందిన డాక్టర్ రాజ మోహన్ కు సన్మానం

**సూర్య, హుజురాబాద్**



మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన హుజురాబాద్ పట్టణం లోని గాంధీ నగర్ కు చెందిన డాక్టర్ బొరగాల రాజమోహన్ ను ఆదివారం హుజురాబాద్ లో ఘనంగా సన్మానించారు. ఎంతో మందికి వైద్యపరంగా సేవలందించిన రాజమోహన్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఆఎఫ్ నాయకులు వేల్పుల రత్నం, మట్టెడ ప్రకాష్, బొడిగే మల్లయ్య, బొరగాల మొగిలి, మిడిదొడ్డి సంపత్, కనకం వెంకటస్వామి, ఎర్ర కుమార్, బొరగాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల విద్యుదాఘాతంతో నాగా ర్జున డైరీ లో కాంట్రాక్ట్ పద్ధతిలో ఆటో ట్రాలీ డ్రైవర్ గా పని చేస్తున్న మూల రాకేష్ కుటుంబానికి నాగార్జున డైరీ అధినేత పుల్లూరు ప్రభాకర్ రావు లక్ష రూపాయల చెక్కును డైరీ అధికారుల ద్వారా ఆదివారం అందించారు. డైరీలో పని చేస్తున్న ఉద్యోగులకు సాధారణ భీమా చేయించామని, దాని ద్వారా కూడా మరో 40 వేల రూపాయలు వస్తాయని, ఆ డబ్బులు కూడా కుటుంబానికి అందిస్తామని డైరీ సీఈవో కృష్ణ ప్రసాద్, ఏజీఎం ఆకునూరి సుధాకర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరీ మేనేజర్లు శ్రీనివాస్, సంతోష్, రాహుల్, సూపర్ వైజర్లు బొడిగే నరేష్, స్వామి, మాజీ సర్పంచ్ సంపత్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల దాతృత్వం

**సూర్య, వీణవంక**
వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన మడికొండ సంపత్ భార్య రెండు నెలల క్రితం క్యాన్సర్ అనే మహమ్మారి వ్యాధితో మృతి చెందింది. వీరికి ఇద్దరు కుమారులు కలరు. విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ చల్లూరు హైస్కూల్ 1997– 98 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన మిత్రులు మిత్ర ఫౌండేషన్ తరపున సహాయంగా 35 వేల రూపాయలు కలెక్ట్ చేసి ఆదివారం మడికొండ సంపత్ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారు. అదే విధంగా దూడం సదానందం తండ్రి, గొడుగు శంకర్ తండ్రి, చుక్క సదయ్య కుమారుడు ఇటీవల మరణించడం జరిగింది. కావున ఇరువురి కుటుంబాలకు మిత్ర ఫౌండేషన్ తరపున కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు ముత్యాల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ ఉమర్, జాయింట్ సెక్రెటరి నేరెళ్ల సతీష్, కేశెట్టి జగన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పెద్ది విశ్వనాథరెడ్డి, నేదురు సమ్మయ్య, దూడం సదానందం, వేల్పుల రమేష్ లు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 28 జూలై 2025 3


# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రిపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

## - వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్

**సూర్య, వేములవాడ**

సీఎం రేవంత్ రెడ్డిపై హుజురాబాద్ శాసనస భ్యులు కౌశిక్ రెడ్డిఅసత్య ప్రచారాలు మానుకో వాలని, లేని పక్షంలో కౌశిక్ రెడ్డిని రోడ్డు మీద తిరగనివ్వం వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ అన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కెసిఆర్, కేటీఆర్ హరీష్ రావు దగ్గర మంచి పేరు సంపాదించుకోవడం కోసం కౌశిక్ రెడ్డి ఇష్టం వచ్చినట్టుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిరాధారణమైన కామెంట్లు చేయడం సరైనది కాదు అని వారన్నారు. త్వరలో బిజెపిలో విలీనం అయ్యే పార్టీ కోసం అంతలా శ్రమించా ల్సిన అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కౌశిక్ రెడ్డి ఇప్పటికైనా తన తీరులో మార్పు తెచ్చుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ కార్యకర్తల కోపానికి బలి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఖమ్మం గణేష్, వస్తాది కృష్ణ, సాబీర్, నాయకులు దాడి మల్లేశం, నాగుల రాము, గంటల ప్రకాష్, కుతాడి రాజేశం, కూర దేవన్న, అంబాటి చందు, నేరెళ్ల శ్రీధర్ గౌడ్, పోతుగంటి వెంకన్న, ఇన్నారం సాగర్, కుమ్మరి శేఖర్, సారంపెల్లి భాను, గుండం సంతోష్, జోగిని తిరుపతి, మహదేవుని అంజయ్య తదితరులు ఉన్నారు.



# ఇల్లు కూలిన బాధితులకు ఆర్థిక సాయం

## - నగదు అందజేసిన తహసిల్దార్ మారుతి రెడ్డి

**సూర్య, గంభీరావుపేట**



గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు ఇల్లు కూలిపోయిన గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల బాధిత కుటుం బాలకు ప్రభుత్వం నుంచి మంజూరైన నగదును తహసిల్దార్ మారుతి రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ నాయకులతో కలిసి ఆదివారం అంద జేశారు. మండల కేంద్రంలోని మల్కాపురం ప్రశాంత్ గౌడ్, దాసరి యాద గిరి, గోరంటాల బందెల మల్లవ్వ, జగదాంబ తండా కరంటోడు జమున ఇల్లు కూలిపోయాయి. ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ. 4వేల నగదును పంపిణీ చేశారు. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివసించకూడదని, ఏదైనా సమ స్య ఉంటే తమకు సమాచారం అందించాలని తహసిల్దార్ మారుతి రెడ్డి కోరారు.

**- వారం రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం..**

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన బాధితులకు వారం రోజుల్లోగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం మా బాధ్యత అని బాధితులకు భరోసా కల్పించారు. పేద ప్రజల కన్నీరు తుడవడానికి ప్రభుత్వం ఏర్పడిందని ఎటువంటి పైరవీలు లేకుండా ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాపగారి రాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్ సోషల్ మీడియా కన్వీనర్ శంకర్ నాయకులు దేశెట్టి రాజశేఖర్ లక్కం బాబు ఎండి యాదుల్ రాజ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - తహసిల్దార్ మారుతీ రెడ్డి

**సూర్య, గంభీరావుపేట**



మండల వ్యాప్తంగా గత వారం రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున రైతులు ప్రజలు, గొర్ల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ మారుతి రెడ్డి సూచించారు. ఆదివారం ఎగువ మానేరు జలాశయాన్ని సందర్శిం చారు. ఎగువ మానేరు పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు రైతులు వాగు నీటి ప్రవాహంలోకి వెళ్ళవద్దన్నారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసర సాయం కోసం గ్రామ స్థాయి అధికారుల దృష్టికి తీసుకువస్తే తమవంతుగా సహకరిస్తామని అన్నారు.

# ప్రియాంక గాంధీ సంగ్ఠాన్ కరీంనగర్ కోఆర్డినేటర్ గా.. జాగిరి వెంకటేష్ నియామకం..

**.సూర్య, బోయినపల్లి..**





రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల అనంతపల్లి గ్రామానికి చెందిన జాగిరి వెంకటేష్ ప్రియా ంక గాంధీ సంగ్ఠాన్ సంస్థ కరీంన గర్ కోఆర్డినేటర్ గా నియమకం. ప్రియాంక గాంధీ ,రాహుల్ గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ జాగిరి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోనికి రావడానికి ఫోర్త్ టీం లో పనిచేయుటకు అవకాశం కల్పించినందుకు నా శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# గొర్లకు,మేకలకు నట్టల నివారణ మందులు అందించాలి

## - మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రం లో విలేకరుల సమావేశ ంలో మాట్లాడుతూ గొర్రెలకు, మేకలకు ఏడాదికి నాలుగు సార్లు నట్టల నివారణ మందులు వేయాల్సి ఉంటుందని ప్రభుత్వం నుండి ఏడాదికి రెండుసార్లు పంపిణీ చేసేదని.రెండేళ్లుగా పంపిణీ చేయడం లేదని దీంతో గొర్రెలు,మేకలు పెంపకం దారులపై తీవ్ర భారం పడుతుందని మండిపడ్డారు. ప్రభుత్వం మందు లు సరఫరా చేయకపోవడంతో ప్రైవేటు దుకాణాలను యాదవులు ఆశ్రయిం చడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని ఆరోపించారు,ప్రస్తుతం వర్షాకాలం కావడంతో నట్టల నివారణ మందులు జీవాలకు నట్టల మందు తాగిపిస్తే ఆరోగ్యవంతంగా ఉంటాయని బరువు పెరిగి లాభదాయకంగా ఉంటుందని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని నట్టల నివారణ మందులు పంపిణీ చేయాలని బండి దేవేందర్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.

# మొక్కలు నాటి రుసో కళాశాల చైర్మన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినవిద్యార్థులు

**సూర్య, బోయినపల్లి**



మండలంలోని రూసో కళాశాలలో కళాశాల చైర్మెన్ పి.దేవేందర్ రావు జన్మదినాన్ని పురస్కరించు కుని విద్యార్థులందరు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూసో కళాశాల లోని బి.ఎడ్, డి.ఎడ్, ఎం.బి.ఎ విద్యార్థులు, వివిద రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రూసో కళాశాల చైర్మెన్పి.దేవేందర్ రావు కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, విద్యార్థులందరికి స్వీట్స్ పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ దేవేందర్, సంపత్ కుమార్ ,అద్యా పకులు రాజ్ కుమార్, సురేష్,బాలకిషన్, మోహన్, మౌనిక, శ్రీనివాస్, అంజనేయప్రసాద్, ఏవో, సత్యం పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ ఈవో ఆధ్వర్యంలో వనమహోత్సవం

## - గోశాలలో మొక్కలు నాటిన కలెక్టర్

**సూర్య, వేములవాడ**



దేవాదాయ ధర్మాదా య శాఖ కమీషనర్ ఉత్తర్వులు మేరకు శ్రీ రాజరాజే శ్వర స్వామి దేవస్థానం ఆలయ కార్యనిర్వహ ణాధి కారి రాధాబాయి ఆధ్వర్య ంలో సిబ్బందితో కలిసి వనమహోత్సవ కార్యక్రమం చేపట్టారు. దేవస్థాన ంకు సంబంధించిన తిప్పాపురంలోని గోశాల ఆవరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గారు వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కార్యనిర్వహణాధికారి తో పాటు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మున్సిపల్ కమీషనర్ అన్వేష్ తో పాటు కార్యనిర్వాహక ఇంజనీర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్, సహాయక ఇంజనీర్, సహాయ కార్యనిర్వహణా ధికారులు, పర్య వేక్షకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్ 8వ వసంతంలోకి అడుగు పెడుతున్న .. మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**సూర్య, బోయినపల్లి..**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ 8వ వసంతంలో అడుగుపెట్టిన పెట్టిన సందర్భంగా తడగొండ గ్రా మంలోనీ నూతనంగా ప్రతిష్టించిన పోశమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఇట్టి సందర్భంగా మాజీ సర్పంచ్ చిందం రమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణ కోసం చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ విజయవంతంగా 7 వసం తాలు పూర్తి చేసుకుకొని 8 సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా పోశమ్మ తల్లి ఆలయంలో పూజలు చేసి మొక్కలు నాటి భావితరాలకు బాసటగా నిలవాలని కోరుకుంటూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం చేపట్టిన మాజీ ఎంపీ సంతోష్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో చేపూరి మహిపాల్, ముదం కమలాకర్, బొడ్డు రమేష్, బూరుగుపల్లి రమేష్, బన్నీ, మల్లయ్య హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఆటో కార్మికుడు మృతి

## - కుటుంబంలో విషాద చాయలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో ఓ ఆటో కార్మికుడు గుండె పోటుతో మృతి చెందిన ఘటన శనివారం తీవ్ర విషాదాన్ని నింపింది. పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనీకి చెందిన మహమ్మద్ అబ్దుల్ రహమత్ (55) అనే వ్యక్తి పట్టణంలో ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే రైమద్ కు ఈరోజు సాయంత్రం చాతిలో నొప్పి రావడంతో ముందుగా పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుడి సూచన మేరకు పరిస్థితి విషమంగా ఉండటంతో కరీంనగర్ ఆసుపత్రి తరలిస్తుండగా మార్గ మధ్యలో రహమత్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే మృతుడికి కు భార్య ఒక కూతురు, కొడుకు వున్నారు. సొంత నివాస గృహం కూడా లేకపోవడంతో అద్దె ఇంట్లో ఉంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు రహమత్ ఇంటి పెద్దదిక్కుగా ఉన్నటువంటి రహమత్ ఉన్నటువంటి అర్ధాంతరంగా గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులతో పాటు ఆటో యూనియన్ కార్మికులు వేడుకుంటున్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ 5 రూపాయల భోజనం ఏమైంది...

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కోరుట్ల మెట్పల్లి పట్టణాలలో ప్రస్తుత కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లు నిరుపేదల సంక్షేమార్థం ఐదు రూపాయలకే భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఆనాడు వారు మాట్లాడుతూ ఐదు రూపాయల భోజనం పెట్టి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు కానీ ఎన్నికల్లో గెలుపొందాక ఐదు రూపాయల భోజనాన్ని విస్మరించారు దీనికి ఎమ్మెల్యే సంజయ్ ఏమి సమాధానం చెబుతారని జువ్వాడి కృష్ణారావు ప్రశ్నించారు.సంజయ్ ఎమ్మెల్యేగా గెలిచి సుమారు 20 నెలల గడుస్తుంది మీకు పేదలు కనిపించడం లేదా ఎందుకు ఐదు రూపాయల భోజనాన్ని కొనసాగించడం లేదని ప్రశ్నించారు కేవలం ఎన్నికల ట్రెండ్ కోసమే ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేశారని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని



కోరారు.ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజ సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్ చేస్తున్నానని చెప్పిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రస్తుతం ఎందుకు కొనసాగించడం లేదో సమాధానం చెప్పాలన్నారు గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 23 శాతం రిజర్వేషన్ చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై లేనిపోని అవాక్కులు,చవాక్కులు మాట్లాడడం సరికాదన్నారు. మీకు ప్రతిపక్ష హోదా ఇచ్చింది ప్రజా సమస్యలపై పోరాడాలి తప్ప ప్రజా అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి పై ప్రెస్ మీట్ పెట్టి లేనిపోని కల్లబొల్లి మాటలతో ప్రజలను పక్కదారి పట్టించడం సమంజసం కాదన్నారు ఇప్పటికైనా ప్రజా అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించాలని కోరారు పాడి కౌశిక్ రెడ్డి నీవు గత అసెంబ్లీ ఎన్నికల్లో నీ భార్య పిల్లలతో ప్రచారంలో నన్ను గెలిపించకపోతే నాకు మరణమే శరణ్యం అన్న నీవు ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 100 కోట్ల బినామీ పని చేసిన విషయం వాస్తవం కాదా చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంత రాజం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ,యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఎ నయీమ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్ పాషా,వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య,పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏ ఆర్ అక్బర్, నజ్జు, చిట్యాల లక్ష్మీనారాయణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాసిద్,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లే అవుట్ లేకుండా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టారు

## - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

లే అవుట్ లేకుండా డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి విమర్శించారు. జగిత్యాల అర్బన్ నూకపల్లి హౌసింగ్ కాలనీలో గతంలో కేటాయించిన వివిధ దశలలో నిర్మాణం ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మాకు చెప్పకుండా కూలుస్తున్నారు అని లబ్ధిదారులు జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో కూల్చిన ఇండ్లను ఆదివారం పరిశీలించారు. అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.జగిత్యాల పట్టణంలో ఇళ్లు లేని నిరుపేదలకు నూకపల్లిలో 4000 ఇల్లు కేటాయించి, ప్రభుత్వ నిధులు వెచ్చించారు. గత పాలకులు నిలిచిన ఇళ్లకు నిధులు కేటాయిస్తే ఇల్లు పూర్తి అయ్యేవి. బీఆర్ ఎస్ ప్రభుత్వం ఇల్లు యధావిధిగా నిర్మాణం పూర్తి చేస్తే కాంగ్రెస్కు ఎక్కడ పేరు వస్తదొ అని డబుల్ బెడ్రూమ్ నిర్మాణం చేపట్టారు అన్నారు. 2000 ఇళ్లను కూల్చివేసి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం తెర




పైకి తీసుకువచ్చారు అన్నారు. 2018లో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం పేరిట తొలగించిన 2000 ఇళ్ల లబ్ధిదారులకు ప్రాధాన్య త ఇవ్వాలి అన్నారు. 2023 ఎన్నికలకు ముందు లబ్ధిదారులను గుర్తించి, ఇళ్లు మంజూరు చేశారు. మౌలిక వసతులు కల్పించకుండానే కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఇల్లు మంజూరు చేశారు అని ఆరోపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులతో సమా వేశం ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కల్పన పై నిధులు కేటాయించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లగా జిల్లా అధికారులు 52 కోట్లు అవసరం అవుతాయని నివేదిక ప్రభుత్వానికి అందజేశారు అన్నారు.దాదాపు 100 ఇళ్లను లబ్ధిదారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇళ్లు తొలగించడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యక్తలతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించామన్నారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేసేందుకు నిధుల మంజూరుకు ప్రభుత్వ పరిశీలనలో ఉండగా ఇళ్లు కూల్చివేయడం ఏమిటి అని ప్రశ్నించారు. తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడితే లబ్ధిదారుడికి ప్రత్యామ్నాయంగా కేటాయింపు చేయాలి అన్నారు. ఇళ్ల కూల్చివేతల్లో కూడా గత పాలకుల పాలన కనపడుతుంది. ఇళ్ల నిర్మాణాల కూల్చివేత బాధ్యులపై చర్యలు తీసుకోవాలి అన్నారు.మౌలిక వసతుల కల్పన కోసం నిధులు కేటాయింపు కోసం సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు తాటిపర్తి విజయలక్ష్మి, బండ శంకర్, నందయ్య, గాజుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుబీమా పథకంలో సీనియర్ సిటిజెన్లనూ చేర్చాలి

## - సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రైతు బీమా పథకంలో సీనియర్ సిటీజేన్స్ రైతులను సైతం చేర్చాలని తెలంగాణ అల్ సీని యర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతు భరోసా పోర్టల్ ప్రకారం జగిత్యాల జిల్లాలో 2.48 మంది రైతులున్నారని,కాగా రైతు బీమా పథకంలో మాత్రం ఆ సంఖ్య చాలా తక్కువగా ఉంద న్నారు..జిల్లాలో ఏటా రైతు బీమా పథకంలో 19 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వరకున్న




రైతులే అర్హులు కాగా 60 నుంచి 80 ఏళ్ల వరకున్న సీనియర్ సిటిజెన్లయిన రైతులను సైతం ఈ సారి చేర్చేలా చర్యలు తీసుకుంటే రైతులకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు వినతిపత్రం సమర్పించామన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,సంయుక్త కార్యదర్శులు రాజ్ గోపాల్ చారి,దిండిగాల విఠల్,రైతు నాయకురాళ్ళు జలజ, విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేసిన టీచర్ రాంరెడ్డి

## - జిల్లా విద్యాధికారి రాము

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఈ నెల 31 న పదవి విరమణ చేయనున్న పోరండ్ల ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఎన్నం రాంరెడ్డి అకింతభావంతో పనిచేశాడని జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి కే. రాము అన్నారు. జగిత్యాల జిల్లా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు, పోరండ్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్నం రాంరెడ్డి పదవీ విరమణ అభినందన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పదవి విరమణ కార్యక్రమం జగిత్యాల లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుగగా జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వెళ్లి రాంరెడ్డిని అభినందించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా విద్యాధిఖాధి కారి కే. రాము ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నం రాంరెడ్డి తన 37 ఏళ్ల సుధీర్గ పదవి కాలంలో వృత్తి నిబద్ధతతో పనిచేషాడని కొనియా డారు. రాంరెడ్డి సింప్లిసిటీ గల వ్యక్తి అని పేర్కొన్నారు. ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని సర్వీసులో ఉన్న కాలంలో చేసిన సేవలు ఎల్లకాలం గుర్తుండిపోతాయని, రాంరెడ్డి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని రామ్ సూచించారు.డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం రఘు శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి,జిల్లా కార్యదర్శి నరేందర్,ఉద్యోగ సంఘులా నాయకులు కుటుంబ సభ్యులు, జిల్లా కార్యవర్గం టీచర్లు రాంరెడ్డిని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అయిలేని నరేందర్ రావు, వొడ్నాల రాజశేఖర్, మిర్యాల నాగేందర్ రెడ్డి, కందుకూరి రవిబాబు,జగిత్యాల మండల విద్యాధికారి గాయిత్రి,తంగళ్లపెల్లి ఎంపిడిఓ కుందారపు లక్ష్మీనారాయణ, సుధా రాజేందర్,ఎన్నం నర్సింహా రెడ్డి, ముదుగంటి జనార్దన్ రెడ్డి, బండ భాస్కర్ రెడ్డి,రవీందర్ రావు, శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, కిషన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో నర్సింహులపల్లె యువకుడి ఆర్ట్ పెయింటింగ్ ప్రదర్శన

**సూర్య బీర్పూర్**



హైదరాబాద్ మాదాపూర్ లోని రాష్ట్ర ఆర్ట్ గ్యాలరీ లో జులై 26-27 రెండు రోజుల పాటు కొనసాగతున్న ఆర్ట్ పెయింటింగ్ ప్రదర్శనలో భాగంగా బీర్పూర్ మండలం నర్సింహులపల్లె గ్రామానికి చెందిన యువకుడు మెరుగు కార్తీక్ వేసిన రెండు చిత్రాలను ప్రదర్శనలో ఏర్పాటు చేసి వాటి విశిష్టతను సందర్శకులకు వివరించారు. ఈ సందర్భంగా ఆర్టిస్ట్ కార్తీక్ మాట్లాడుతూ ప్రతి ఆర్ట్ లో ఒక స్టోరీ ని చెప్పేవిధంగా డ్రాయింగ్ వేయడం ఇష్టం అని, ఇలా తన కళ ప్రదర్శించడం చాలా ఆనందంగా ఉంది అని తెలియజేసారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన పెగ్గర్ల శ్రీధర్ గత కొద్ది కాలం క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది.వారి కుమార్తెలు అంజన,శ్రీనీత అనాధలుగా మారిన విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు గతవారం (1999-2000 బ్యాచ్)ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని,శ్రీధర్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి,వారి పిల్లలకు ఏదైనా చేయూతనివ్వాలని నిర్ణయించుకొని, మిత్రులందరు ఏకమై రూ.20,000(ఇరవై వేలు) నగదును వారి పిల్లలకు ఆదివారం అందించారు.ఈ కార్యక్రమంలో1999-2000 బ్యాచ్ అల్లీపూర్, కిష్టంపేట,సింగర్ రావు పేట,కురుమపల్లె, మోరపెల్లి, ఆలూరు, రాజనగరం,వీరాపూర్,అయోధ్య, ఉప్పుమడుగు,కన్నాపూర్,శ్రీరామ్ నగర్ లోని తోటి స్నేహితులందరూ పాల్గొన్నారు.





# రిజర్వేషన్ డే ఘనంగా నిర్వహణ

## - ఇ.వి.ఎస్. ఎన్జీవో చైర్మన్ ఇరికి మహేష్ ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమం

**సూర్య, యైటింక్లైన్ కాలనీ.**

8వ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రిజర్వేషన్ దేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇ.వి.ఎస్. ఎన్జీవో చైర్మన్ ఇరికి మహేష్ మాట్లాడుతూ భారత సామాజిక వ్యవస్థలో అసమానతలను తొలగించాలనే దూరదృష్టితో 1902లోనే రిజర్వేషన్లకు బీజం వేసిన ఛత్రపతి సాహూ మహారాజ్‌ను స్మరించుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు.సాహూ మహారాజ్ రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ మార్గదర్శకుడిగా నిలిచారని, కులవ్యవస్థకు వ్యతిరేకంగా, అంటరానితనానికి చెక్ పెడుతూ కులాంతర వివాహాలకు ప్రోత్సాహం ఇచ్చిన




మహనీయుడని పేర్కొన్నారు. బాబాసాహెబ్ కూడా ప్రతి సంవత్సరం సాహూ మహారాజ్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించాలని తన అనుయాయులకు సూచించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాల్లో, విద్యలో, వృత్తులలో ఉన్నతస్థితికి చేరుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల హక్కులను కాపాడుకోవాలనే కర్తవ్యం ప్రతిఒక్కరిదని గుర్తు చేశారు. ప్రస్తుతం రాజ్యాంగం, రిజర్వేషన్లపై మనువాద శక్తులు చేస్తున్న కుట్రలపై చైతన్యం పెంచాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తు తరాలకు రిజర్వేషన్ల లబ్ధి అందేలా మనం కృషి చేయాల్సిన సమయం ఇది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాడిపల్లి సాగర్, మారెల్ల చిన్న రాజిరెడ్డి, బాదే వెంకటేష్, ముత్యం బాలయ్య, ఎ. కిశోర్, కొత్వాల్ రాజయ్య, రాజయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**సూర్య, ఎలిగేడు**



ఆర్థిక పరిస్థితిలతో సతమతమై ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సుల్తాన్ పూర్ కు చెందిన ముద్రవేణి నరేష్ కుటుంబానికి అతని మిత్రుల బృందం ఆర్థిక చేయూతను అందించారు. 2007-08లో పదోతరగతి చదివిన మిత్రులు కలిసి రూ.20వేలను బ్యాంకులో మృతుని కుమారుడు రిషిత్ పేరున ఫిక్సిడ్ డిపాజిట్ చేసినట్లు తెలిపారు. డిపాజిట్ చేసిన పత్రాన్ని మృతుని తల్లిదండ్రులు లక్ష్మి - రాములు, భార్య లావణ్యలకు అందజేశారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి ,తమ స్నేహ బంధాన్ని చాటుకున్నారు.

# 30న బాధ్యతలు స్వీకరించనున్న ఏఎంసి కార్యవర్గం

**సూర్య, సెంటినరీ కాలనీ**




కమాన్ పూర్ మండల మార్కెట్ కమిటీ కార్యవర్గం ఈ నెల 30న బుధవారం పదవి బాధ్యతలు పోలీస్ స్టేషన్ కు వెళ్లే దారిలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో స్వీకరించనున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఈర్ల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 09.00 గంటలకు వీరు బాధ్యతలు స్వీకరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించే వారిలో ఏఎంసి చైర్మన్ వైనాల రాజు తో పాటు వైస్ చైర్మన్ గా మద్దెల రాజయ్య, సభ్యులుగా గుమ్మడి వెంకన్న అబ్దుల్ రఫీక్, గుగులోతు ప్రవీణ్ కుమార్ ,పుల్లెల సతీష్, ఆ రెల్లి శ్రీనివాస్ ,దాసరి గట్టయ్య, ముసుగుల నరేందర్ రెడ్డి, జాగిరి సమ్మయ్య ,సిద్ధం మురళి, బి బుచ్చారావు, గుండ భాస్కర్, సురభి జగన్ మోహన్ రావు, ఇనగంటి భాస్కర్ రావు తో పాటు జిల్లా మార్కెటింగ్ అధికారి ,మంథని వ్యవసాయ ఏడి, కమాన్ పూర్ గ్రామ ప్రత్యేక అధికారి బాధ్యతలను స్వీకరించనున్నారు. కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లే దారిలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరణ ఉంటుందని తెలిపారు.

# జేఎన్టీయూ లో ప్రశాంతంగా ముగిసిన సర్వే పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన లైసెన్స్ సర్వే పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. రెండు నెలల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న 112 మంది విద్యార్థులకు గాను 89 మంది హాజరు కాగా 23 మంది గైర్హాజరయ్యారు. ఉదయం థియరీ, సాయంత్రం ప్లాటింగ్ పరీక్ష జరిగింది. పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వేణు పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగిరి ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నోడల్ అధికారిగా సర్వేకు చెందన అసిస్టెంట్ డైరెక్టర్ బి.శ్రీనివాసులు, డిప్యూటీ నోడల్ అధికారిగా రామగిరి తహసీల్దార్ పి.సుమన్, పరిశీలకులుగా పెద్దపల్లి జిల్లా ట్రెజరీ అధికారి కొండ కరుణాకర్, ఇంచార్జి చీఫ్ సూపరింటెండ్ బాలనాగమణిల ఆధ్వర్యంలో పరీక్షలు జరిగాయి.

# గ్రామ పాలన అధికారి, లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షను సమీక్షించిన అడిషనల్ కలెక్టర్

**సూర్య, కరీంనగర్**




కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రామ పాలన అధికారుల(జి. పి.ఓ) నియామక పరీక్ష, లైసెన్స్ సర్వేయర్ల ఫైనల్ పరీక్షను అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సమీక్షించారు. వీఆర్వో, వీఆర్ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకువారిని గ్రామ పాలన అధికారులుగా నియమించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. ఈ మేరకు జిపిఓ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వీఆర్వో, వీఆర్ఏలకు గతంలో ఒకసారి పరీక్ష నిర్వహించగా 172 మంది వీఆర్వో వీఆర్ఏలు పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్ష కోసం మరోసారి ప్రభుత్వం అవకాశం కల్పించగా 37 మంది దరఖాస్తు చేసుకొని 30 మంది వీఆర్వో వీఆర్ఏలు ఆది వారం పరీక్ష రాశారు. అదేవిధంగా లైసెన్స్డ్ సర్వేయర్ శిక్షణ పొందుతున్న 274 మంది అభ్యర్థులకు తుది పరీక్షను ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఇందులో 233 మంది పరీక్షకు హాజరయ్యారు.ఈ రాత పరీక్ష కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు.

# పంట పొలాలకు బాటలు వేయండి

## -మంత్రి శ్రీధర్ బాబు కు పీఏసీఎస్ చైర్మన్ వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రం నుంచి కమాన్ పూర్ పెద్ద చెరువు కు, అలాగే జూలపల్లి, ముల్కలపల్లి గ్రామాల రైతులకు ఉపయోగం గా ఉండే విధంగా రహదారులు (బాట లు )ఏర్పాటు చేయాలని కోరుతూ...ఇటీవల హైదరాబాద్ లో రాష్ట్ర ఐ. టీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి కమాన్ పూర్ పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు వినతి పత్రం అందజేశారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని సేగ్రిగేషన్ షెడ్ నుంచి కమాన్ పూర్ పెద్ద చెరువు వరకు మెటల్ ఫార్మేషన్ రహదారి, అలాగే కమాన్ పూర్ మండల కేంద్రం నుండి ఎస్సీ హాస్టల్ ముందు నుంచి జూలపల్లి వయా ముల్కలపల్లి వరకు దాదాపు రెండు కిలో మీటర్లు మెటల్, ఫార్మేషన్ రహదారి ఏర్పాటు చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పలువురు కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు, జిఎం లలిత్ కుమార్ కు రుణపడి ఉంటాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, సింగరేణి సంస్థ ఆర్జీ 1 జిఎం లలిత్ కుమార్ కు ముస్త్యాల గ్రామస్తులు రుణపడి ఉంటారని తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు లు పేర్కొన్నారు. గత వేసవిలో నీటి ఎద్దడి కారణంగా గ్రామంలో త్రాగునీటి సమస్య ఏర్పడడంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా మంత్రి ఆదేశాల మేరకు ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ సింగరేణి సంస్థ ద్వారా గ్రామంలో మూడు బోర్ బావులు వేయించడం జరిగిందని వారు పేర్కొన్నారు. గ్రామంలో త్రాగునీటి సమస్య తీర్చిన మంత్రి శ్రీధర్ బాబుకు మరియు జీఎం లలిత్ కుమార్ ను గ్రామస్తులు ప్రజలు మర్చిపోరని పేర్కొన్నారు. అలాగే మరిన్ని అభివృద్ధి పనులను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తామని లావణ్య నాగరాజు పేర్కొన్నారు. ఆర్జీ వన్ జీఎం లలిత్ కుమార్ ను లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు ప్రజలు పాల్గొన్నారు. ముస్త్యాల గ్రామానికి పుష్కర ఘాట్ టెండర్ కోసం కొత్తగూడెం పంపించామని జిఎం తెలిపారు. తొందర్లోనే పుష్కర ఘాట్ టెండర్ అవుతోందని, టెండర్ కాగానే పనులు మొదలు పెడతామని జిఎం లలిత్ కుమార్ చెప్పారని లావణ్య అన్నారు.

# కమాన్ పూర్ మండల టైల్స్ వర్క్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల "టైల్స్ వర్క్" అసోసియేషన్ నూతన కమిటీ కార్యవర్గం ఎన్నిక మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆదివారం నిర్వహించుకున్నారు. అధ్యక్షులుగా గాండ్ల రవి, ఉపాధ్యక్షులుగా రేవల్లి రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎస్. కే బాషా, కోశాధికారిగా గజ్జెల శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా ఈదునూరి వంశీ కృష్ణ, దుర్కి హరీష్, దుర్కి సతీష్, నగునూరి కిరణ్, కొట్టకొండ కిరణ్, కోరే సతీష్, మూసపురి రాజు, మహేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తమ పై ఎంతో నమ్మకంతో తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని, అసోసియేషన్ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి శాయశక్తుల కృషి చేస్తామని, ప్రతి నెల అసోసియేషన్ సమావేశం నిర్వహించి సమీక్ష నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టైల్స్ వర్క్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పద్మశాలి విద్యార్థులకు నగదు పురస్కారం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



2024-25వ విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 550 మార్కులు పైగా సాధించిన పెద్దపల్లి జిల్లా స్థాయి పద్మశాలి విద్యార్థులను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులైన వోడ్నాల అరవింద్, చిప్ప సాత్విక్, ఇతర విద్యార్థులకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు, ఆర్డీఓ బొద్దుల గంగయ్య ప్రోత్సాహకరంగా ఒక్కొక్కరికి రూ.550 నగదు పురస్కారం అందజేశారు. అదేవిధంగా జ్ఞాపికలను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అడహక్ కమిటీ చైర్మన్ శ్రీవలస నీలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 వరకు పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే ఉద్యమిస్తాం

## - పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్

**సూర్య జగిత్యాల అర్బన్**

ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాలకు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం దాదాపు 9000 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లులు నెలకు 700 కోట్ల చొప్పున చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది కానీ రెండు నెలలు గడుస్తున్న కేవలం 150 కోట్లు చెల్లించిందని ఆగస్టు 15 వరకు మిగతా పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే ఉద్యమిస్తామని పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్స్ లో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోతె ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కర్ణబత్తుల శశికళ వేణుగోపాల్ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ ను రద్దు చేయాలని అదే విధంగా హెల్త్ స్కీమును



అమలు చేయాలని వారు అన్నారు. కౌన్సిలింగ్ విధానం తీసుకొచ్చిన ఘనత పిఆర్టియుదే అని అన్నారు. జీవో నెంబర్ 40 ద్వారా ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారులకు అధికారాలు ఇప్పిచ్చిన చరిత్ర పిఆర్టియుదే అని వారన్నారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా హాజరైన వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల జీవన ప్రమాణాలు పెంపు మరియు అప్రెంటిషిప్ విధానాన్ని రద్దు చేసిన ఘనత పి ఆర్ టి యు దే అని వారన్నారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథి జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ఉద్యోగంలో ఉన్నప్పుడే ఉత్తమ సేవలు చేస్తేనే గుర్తింపు వస్తుందని వారన్నారు. ఈ సందర్భంగా వారు శశికళ సేవలను కొనియాడారు. అనంతరం శశికళని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి మండల విద్యాధికారి చంద్రకళ, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుజాత, పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదక వర్గ సభ్యులు అబ్దుల్ జమీల్, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర మహిళ అసోసియేట్ అధ్యక్షురాలు జమున, మాజీ సర్పంచ్ స్వప్న, మాజీ ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

**సూర్య కరీంనగర్**

మాధవ సేవా సమితి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో స్థానిక కట్టరాంపూర్, గౌతమి నగర్‌లోని ఎస్సీ, ఎస్టీ బస్తీలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బస్తీలోని అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు,అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు.ప్రస్తుతం వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, పరిసరాల పరిశుభ్రతపై స్థానిక నివాసితులకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో మొత్తం 76 మంది తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకున్నారు. కార్యక్రమం స్థానిక బస్తీ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది.ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రవర్తుల రమణాచార్యులు వైద్య బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సప్తఋషి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సురేష్, ఈఎన్ టి వైద్యులు డాక్టర్ లిఖిత, డాక్టర్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో మాధవ సేవా సమితి అధ్యక్షులు సి ఎ నిరంజన్ చారి, కార్యదర్శి కామరపు ప్రసాద్, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్ గారు, స్వయంసేవక కార్యకర్తలు ముఖ్యపాత్ర వహించారు.

## మొక్కలు నాటిన "హామ్" స్వచ్ఛంద సంస్థ సభ్యులు

**సూర్య కరీంనగర్ టౌన్**



హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక 30 వ డివిజన్ వరాహస్వామి గుడి పరిసర ప్రాంతంలో హరితహారం లో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో మా సంస్థ తరపున మొక్కలు నాటడం జరుగుతుంది అందులో భాగంగా ఈరోజు గుడి పరిసర ప్రాంతాల లో నీడనిచ్చే మొక్కలను నాటడం జరిగిందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత, ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలి అని పేర్కొన్నారు. అలాగే ప్రజల్లో గ్రీన్ చైతన్యాన్ని పెంచేందుకు సంస్థ తరపున మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్, సంస్థ ట్రెజరీ తొడుపునూరి తిరుపతి సభ్యులు ఏ.అనిల్ కుమార్, ముని గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నిందితులపై చర్యలు తీసుకోవాలని రోడ్డుపై బైఠాయింపు

**సూర్య రుద్రంగి**



మండల కేంద్రానికి చెందిన సిర్రం వెంకటి వారం రోజుల క్రితం రుద్రంగి గ్రామ శివారులోని నందివాగు వద్ద రోడ్డుపై అనుమానాస్పదగా మృతి చెందిగా సిర్రం వెంకటి కుటుంబ సభ్యులు, బంధువు నిందితులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలంటూ ఆదివారం కోరుట్ల - వేములవాడ ప్రధాన రహదారి ఇందిరా చౌక్ లో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆధరవేణి వినోద్ ఉద్దేశపూర్వకంగానే వెంకటిని హత్య చేశాడని వారు ఆరోపించారు. అనుమానాస్పదంగా మృతి చెందినట్లు కావాలని పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోవడం లేదని మృతుని భార్య కొమురవ్వ, కుమారుడు మహేందర్, కూతురు మంజుల, కుటుంబ సభ్యులు ఆరోపించారు. గతంలో తమ రెండు కుటుంబాల మధ్య ఉన్న గొడవల నేపథ్యంలో పథకం ప్రకారంగా హత్య చేశాడని ఆరోపించారు. సంఘటన స్థలానికి ఎస్ఐ శ్రీనివాస్ చేరుకొని బాధితులతో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో సిర్రం వెంకటి కుటుంబ సభ్యులు ధర్నా విరమించారు. సిర్రం వెంకటి మృతిని అనుమానాస్పదంగా మృతి కేసుగా నమోదు చేశామని, హత్యా లేక ప్రమాదమా అన్న కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.



## సరస్వతి శిశు మందిర్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ లో 1999-2000 సంవత్సరంలో ఏడవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు గుడేటి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.విద్యార్థులు తమ చిన్ననాటి అనుభవాలను,స్నేహబంధాలను ఒకరినొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చక్రవర్తుల రామాచారి మాట్లాడుతూ సరస్వతి శిశు మందిర్ పాఠశాలను పునః ప్రారంభం చేసేందుకు పూర్వ విద్యార్థులందరూ తమంతగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కేసునమోదు

**సూర్య, హుజురాబాద్**

సిఎం రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. కాగా ఆయనపై 352, 353(1)(బి), 353(2) 222 సెక్షన్ల కింద హుజురాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఎస్ ఎస్ హెూం అప్లయన్స్ నూతన షాప్ ప్రారంభించిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణ ప్రధాన రహదారి హాజీపూర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ హెూమ్ అప్లయన్స్ ఫ్యాక్టరీ,నూతన షాప్ ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులు ఈ సందర్భంగా విచ్చేసిన జువ్వాడి బ్రదర్స్ ను ఎస్ ఎస్ హెూం అప్లయన్స్ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు,కార్యకర్తలు,ఎస్ ఎస్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## మినీ బస్ సెల్టర్ నిర్మించాలని ఎమ్మెల్యే వినతి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద మినీ బస్ సెల్టర్ నిర్మించాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు రాయికల్ మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పిప్పోజి మహేందర్ బాబు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మహేందర్ బాబు మాట్లాడుతూ రాయికల్ పట్టణానికి ముందుగా వచ్చే బస్ సెల్టర్ కొమురం భీమ్ సెల్టర్ అని,ఇక్కడి ప్రాంతంలో బిసి కాలని,ఇందిర నగర్ కాలనీ ప్రజలు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సుల కోసం ఎండనక వాననక ఇక్కడే వేచి చూడడం జరుగుతుందని,ప్రజల సౌకర్యార్థం మినీ బస్ సెల్టర్ ను నిర్మించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేసినట్లు పత్రిక ప్రకటనలో ఆయన తెలిపారు.

## ఎంపీ సీఎం రమేష్ దిష్టి బొమ్మ దగ్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బి ఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో నేతన్న విగ్రహం వద్ద ఎంపీ రమేష్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎంపీ రమేష్ ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ ని ఏమైనా అంటే ఊరుకోమని,మీ పార్టీ ఎప్పుడూ తెలంగాణకు వ్యతిరేకమే తప్ప మీ వల్ల ఎటువంటి ప్రయోజనం లేదని అన్నారు.మా కేటీఆర్ ని ఏమైనా అంటే మీకు రాజకీయ భవిష్యత్ ఉండదని,తక్షణమే మీరు మీ పార్టీ తరుపున కేటీఆర్ కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీనివాస్,ముద్దం అనిల్ గౌడ్,కోడం వెంకటేశం,ఎస్.కె అప్రోచ్,శ్రీనివాస్, హరీష్,రాము,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేత దాసరి శివ

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని శాసనసభ్యులు, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చే రామగిరి మండలంలోని బేగంపేట గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని కాంగ్రెస్ నేత దాసరి శివ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మంత్రి శ్రీధర్ బాబును కలిసి దాసరి శివ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో నూతన జిపి విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆలయాలకు ప్రభుత్వ పాఠశాలలకు ఆసుపత్రులకు ప్రహరీ గోడల నిర్మాణంతో పాటు గేట్లను అమర్చడంతో పాటు చేతి బోరు పంపుల ఏర్పాట్లు మురుగు నీటి కాలువల తవ్వకాలు సీసీ రోడ్ల నిర్మాణాలను మంత్రి శ్రీధర్ బాబు చేపట్టారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రామంలో నెలకొన్న మరిన్ని సమస్యలను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లానని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారని దాసరి శివ పేర్కొన్నారు.

# అమరుల ఆశయాలను సమాజానికి తెలిపే పుస్తకం

**- వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్**

**సూర్య, హుజురాబాద్:**




మనిషికి మనిషి గురించి, అమరుల ఆశయాలను సమాజానికి తెలిపే పుస్తకమే జ్ఞాపకాల ఊరేగింపు వ్యాస సంపుటి అని వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని వివిఎల్ఆర్ కన్వెన్షన్ హాల్ లో జనసాహితి సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ ఆవునూరు సమ్మయ్య రచించిన వ్యాసా లను" జ్ఞాపకాల ఊరేగింపు " వ్యాస సంపుటిగా ప్రచురించిన పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగిం ది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి మనిషికి జ్ఞాపకాలు ఉంటాయని, జ్ఞాపకాలు లేని మనిషి ఉండడని అన్నారు. ఈ పుస్తకం ద్వారా ప్రతి మనిషి ఆ అనుభూతిని పొందుతా రని అన్నారు. సమాజం నుంచి తీసుకోవడమే కాకుండా తిరిగి సమాజానికి ఇవ్వాలని చెబుతుందని అన్నారు. హుజురాబాద్ చుట్టు పక్కల ప్రాంతాల గురించి, మాతృమూర్తుల గురించి, సమాజానికి సేవలందించిన మహిళల గురించి కవి ఎంతో చక్కగా వివరించారని అన్నారు. అలాగే స్వేచ్ఛా, సమాజం కోసం పరితపించిన అమరవీరులను ఆశయాలను ఎందుకు కొనసాగించాలో ఈ పుస్తకం తెలియజేస్తోందని అన్నారు. ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం నిలిపివేయాలని, దీనివల్ల ఎంతోమంది ఆదివాసీలు ప్రాణాలు పోగొట్టుకున్నారని, ప్రజల కోసం పనిచేసే వారు సైతం అమరులయ్యారని రచయిత ఆవునురి సమ్మయ్య సమాజం పట్ల అవగాహన కలిగిన వ్యక్తి అని, ప్రజల అవసరాల కోసం పనిచేసే వ్యక్తులను గుర్తించి వారి చరిత్రను, వివరాలను నేటి సమాజానికి వ్యాసాల రూపంలో అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది, రచయిత ముక్కెర రాజు, మానవ హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య, కవులు పుప్పాల శ్రీరాం, కందుకూరి అంజయ్య, జనసాహితి సంస్థ సభ్యులు విప్లవ్ దత్ శుక్లా, హుస్సేన్, ప్రజాసంఘాల నాయకులు వేల్పుల రత్నం, పలకల ఈశ్వర్ రెడ్డి, భీమోజు సదానందం, వెంకట్ రాజం, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా పేరెంట్స్ డే ఉత్సవం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహిం చబడ్డాయి. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వనజా నరేందర్ రెడ్డి తల్లిదండ్రులు జీవితం కోసం మార్గదర్శకులు అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని సరస్వతి పూజతో ప్రారంభించి, తల్లిదండ్రుల పాత్రపై విశేషంగా మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, తల్లిదండ్రుల క్రీడలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తమ ప్రదర్శన చేసిన తల్లిదండ్రులను సన్మానించి బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

## ఏపీజే అబ్దుల్ కలాంకు ఘనంగా నివాళి

**సూర్య కరీంనగర్**



నగరంలోని అంబేద్కర్ నగర్ లో మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి మహానీయునికి ఘనంగా నివాళులర్పించారు. విజ్ఞానానికి ప్రతీకగా, విద్యార్థులు, యువతకు మార్గదర్శకునిగా నిలిచిన కలాం తన జీవితం మొత్తాన్ని దేశసేవకు అంకితం చేసిన మహాత్ముడని ఆయన గుర్తుచేశారు. కలాం ఆశయాలను స్మరించుకుంటూ, ప్రతి ఒక్కరు వారి విలువలు, ఆలోచనలను అనుసరిస్తూ స్ఫూర్తితో ముందుకు సాగా లని..గంగుల దిలీప్ పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో.. గంగుల దిలీప్ వంగల విద్యాసాగర్, కిరణ్, సాజిద్, అహ్మద్, అక్బర్ ,ప్రవీణ్ పాల్గొన్నారు.

## జూడో క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలి

**- అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్ కమార్**




**సూర్య కరీంనగర్**

జిల్లా జూడో క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలని కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్ కమార్ అన్నారు. కరీంనగర్ లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి జూడో సబ్ జూనియర్, క్యాడేట్ బాల బాలికల ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రీడలు స్నేహభావన్ని పెంపోంది స్తాయని, క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అభిప్రాయపడ్డారు. జిల్లా జూడో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సాదవేణి వినయ్, దామోదర్ లు మాట్లాడుతూ జిల్లాలో జూడో క్రీడాకారులకు కొదవలేదని, ఆత్మస్థైర్యాని కి ఆత్మవిశ్వాసానికి జూడో క్రీడ ఎంతో దోహదపడుతుందని అన్నారు. జిల్లాలో జూడో క్రీడ అభివృద్ధికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుండి విచ్చేసిన జిల్లా క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం జరిగిన మెడల్స్, సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమానికి సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ చేతుల మీదుగా క్రీడాకారుల కు అందించారు. అద్భుతంగా రాణించిన జిల్లా క్రీడాకారులు వచ్చే నెలలో వరంగల్లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాధవేని వినయ్, దామోదర్, కోశాధికారి మన్నాన్, జిల్లా జూడో సంఘం బాధ్యులు శ్రీనివాసు వాసు, వెంకటరమణ, గోలి సుధాకర్, రవీంద్ర చారి, ఎన్ శ్రీకాంత్, ఎస్ శ్రీకాంత్, పీడీలు, జూడో కోచ్ లు క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా సక్సెస్ అయిన ఉచిత మెగా వైద్య శిబిరం

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్**

**సూర్య కరీంనగర్**




సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్ రైజ్ హాస్పిటల్స్ సౌజన్యంతో ముకరంపురలోని వాణినికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం మెగా సక్సెస్ కావడం పట్ల నరేందర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.అయిదు వందల మంది పైగా ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని అను భవం గల వైద్యుల పర్యవేక్షణలో ఉచితంగా ఈసిజి,టుడి ఈకోతో పాటు అన్ని రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలవల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల ముందు జాగ్రత్తగా ఆరోగ్యాన్ని కాపాడుకున్నవారవుతారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ అన్ని పరీక్షలు బయట చేయించుకోవాలంటే దాదాపు పది లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని దాదాపు మూడు లక్షల రూపాయల విలువ గల మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందని నరేందర్ రెడ్డి తెలిపారు.మెగా సక్సెస్ చేసిన ప్రజలకు సన్ రైజ్ హాస్పిటల్ యాజమా న్యానికి నరేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ మెగా వైద్య శిబిరంలో సీనియర్ కార్డియాలజిస్ట్ డా.కె కిరణ్ కుమార్,జనరల్ ఫిజీషి యన్లు డా.జె సురేష్,సి హెచ్ కార్తీక్,న్యూరో సర్జన్ డా.కె శివ కుమార్, ఆర్థోపెడిక్ డా.కె రవికాంత్,గైనకాలజిస్ట్ డా.ఈ నయని, మార్కెటింగ్ హెడ్ కె ప్రసాద్ సిబ్బంది మరియు మాజీ కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్, ఆర్ష మల్లేశం,కాంగ్రెస్ నాయకులు గడమల్ల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మేయర్ వై. సునీల్ రావు పై అవాస్తవ ప్రచారంపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు

**సూర్య కరీంనగర్**



మాజీ మేయర్, ప్రముఖ బీఆర్ఎస్ నాయకుడు శ్రీ వై. సునీల్ రావుపై ఇటీవల సోషల్ మీడియా వేదికగా అసత్య, అవాస్తవ కథనాలు, ఫేక్ వీడియోలు ప్రసారం అవుతున్నాయని ఆయన అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఎన్టీవీ లోగోతో పాటు కాంగ్రెస్ నాయకులు ఆకుల ఉదయ్ పేరుతో, ఇతర ఛానళ్ల పేరుతోనూ ఆయన పరువు నష్టం కలిగించే విధంగా తప్పుడు సమాచారం ప్రదర్శిస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టించడంపై తీవ్రంగా స్పందించారు.ఈ నేపథ్యంలో, ఇలాంటి అసత్య ప్రచారాన్ని ఆపాల్సిందిగా, దుష్ప్రచారంలో పాల్గొన్న వారిపై సైబర్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కరీంనగర్ టౌన్-2 ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సృజన్ రెడ్డిని కోరారు.

## మంత్రి పొన్నం ను కలిసిన హిమ్మత్ నగర్ గ్రామస్తులు

**సూర్య, వీణవంక:**



గత 18 రోజుల నుం డి రిలే నిరాహార దీక్ష చేపడు తున్న హిమ్మత్ నగర్ గ్రామస్తులు ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విషయం పై మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో తమ సమస్యలను తీరుస్తానని మాట ఇవ్వడం జరిగింది. రిలే నిరాహార దీక్షలో హమాలి సంఘం నాయకులు పాల్గొని మాట్లాడుతూ.... వీణవంక మండలం కొండపాక మానేరు ఇసుక రీచ్ లో ఉపాధి కల్పించాలని కోరుతూ హిమ్మత్ నగర్ గ్రామస్థులు 18 రోజుల రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కొండపాక మానేరు నుంచి రెండు రీచ్ ల ద్వారా ఇసుక తరలిస్తున్నారు. కాగా లారీలకు పరదాలు కట్టే పనులు కొండపాక గ్రామ స్థులు చేస్తున్నారు. కొండపాక రెవెన్యూ పరిధిలో హిమ్మత్ నగర్ గ్రామం ఉంటుందని, మాకు సైతం పరదాలు కట్టి ఉపాధి పొందే పనులలో అవకాశం కల్పించాలని, గత కొద్ది రోజులుగా ధర్నాలు, ఆందోళన కార్యక్ర మాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అధికారులు ఎవరు స్పందించడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గురుద్వారా అధ్యక్షుడిగా హర్వీందర్ సింగ్ బాధ్యతల స్వీకరణ

**సూర్య కరీంనగర్**



ఇటీవల కరీంనగర్ గురుద్వారా ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలిచిన టీఎన్జీవో పెద్దపల్లి జిల్లా సంయు క్త కార్యదర్శి, నీటిపారు దల శాఖ జూనియర్ అసిస్టెంట్ సర్దార్ హర్వీందర్ సింగ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన కార్యదర్శిగా ఏస్పాల్ సింగ్ కూడా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మెమెంటో బహుకరిం చారు. హర్వీందర్‌ను ఘనంగా సత్కరించిన దారం శ్రీనివాస్ మాట్లాడుతూ, "బాధ్యత తీసుకుంటేనే నాయకత్వం వస్తుంది. హర్వీందర్ విజయానికి ఇది నిలువెత్తు ఉదాహరణ" అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దీపక్ సింగ్, గురుద్వారా సభ్యులు పాల్గొన్నారు.

## 15వ డివిజన్ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కరీంనగర్**



మార్కండేయ సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో 15వ డివిజన్ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించగా, అధ్యక్ష పదవికి తెల్ల రమేష్ 101 ఓట్లు సాధించి, మంచికట్ల కిషోర్‌పై 30 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా వేముల వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా చెరుకు మధు, సహాయ కార్యదర్శిగా దూస రాజశేఖర్, కోశాధికారిగా కె. శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం నూతన అధ్యక్షు డిగా గెలిచిన తెల్ల రమేష్‌కు నల్ల రాజేశం, వేముల సత్యనారాయణ సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ ప్రధాన కార్య దర్శి వొడ్నాల రాజు, బూర్ల ప్రకాష్, వాసం సత్యనారాయణ పాల్గొన్నారు.

# వైద్య, విద్యా రంగాలకు కేంద్రం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది

**- మూడు రెట్ల నిధులు అధికంగా వైద్య రంగానికి కేటాయించిన మోదీ**

**- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**- కరీంనగర్ జిల్లా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్ నూతన భవనాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో కేంద్ర నిధులతో నిర్మించిన 'క్రిటికల్ కేర్ బ్లాక్' భవనాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఆ భవనమంతా కలియ తిరిగి ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులతో సమావేశమై మౌలిక సదుపాయల కల్పన, సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ విద్య, వైద్యా రంగాలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నారని, అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (PM ABHIM - Ayushman Bharat Health Infrastructure Mission) కింద రూ.23 కోట్ల 75 లక్షల కేంద్ర నిధులతో 'క్రిటికల్ కేర్ బ్లాక్' నూతన భవనాన్ని నిర్మించా మని, మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఈ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది నియామకం, మెయింటెన్స్ అంతా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని, వాటిని వెంటనే సమకూర్చి క్రిటికల్ కేర్ బ్లాక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రులకు సకాలంలో నిధులు విడుదల చేసి సేవలకు అంతరాయం లేకుండా చూడాలని అన్నారు.దేశం అభివృద్ధికి విద్య, వైద్యం చాలా ముఖ్యమని, అందుకే మోదీ ప్రభుత్వం ఈ రంగాలకు అత్యంత ప్రాముఖ్యనిస్తోందని అన్నారు. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728?కోట్లు కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే(2025 26) మోదీ సర్కార్ 1 లక్షా 28 వేల 650?కోట్ల రూపాయలు కేటాయించిందని అన్నారు.అంటే దాదాపు విద్యా బడ్జెట్ ను డబుల్ చేశారని అన్నారు. వైద్య రంగానికి %ఖూూ% యుగంలో 2013-14లో కేంద్ర ఆరోగ్య బడ్జెట్ 37 వేల కోట్ల రూపాయలు మాత్రమేనని, కానీ మోదీ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో (2025 26) వైద్య రంగానికి కేటాయించిన బడ్జెట్ 1 లక్షా 35 వేల కోట్ల రూపాయలని అన్నారు. మోదీ ప్రభుత్వానికి పేదలపట్ల, వారి ఆరోగ్యంపట్ల ఉన్న శ్రద్ధకు నిదర్శనమే ఈ బడ్జెట్ కేటాయింపు అని తెలిపారు. కేంద్రం ఆయుష్మాన్ భారత్ వంటి విప్లవాత్మకమైన పథకాలు తీసుకొచ్చాక ప్రజలపై భారం చాలా తగ్గిందని, నూటికి 39 రూపాయల 40 పైసలు మాత్రమే భారం పడుతోందని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డులున్న వారికైతే 5 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందుతోందని తెలిపారు. వైద్య రంగంలో తీసుకువచ్చిన అభివృద్ధి, విప్లవాత్మక మార్పులు కూడా చాలా ఉన్నాయని, గత 11 ఏళ్లలో AIIMS (ఆలిండియా ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) సంఖ్య 30కి పెరిగాయని అన్నారు. గత ప్రభుత్వాల పాలన నాటికి దేశవ్యాప్తంగా 7 మాత్రమే ఉండేవని, మోదీ పాలనలో 30కి పెరిగాయని అన్నారు. 2014 లో 387 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉంటే...నేడు వాటిని రెట్టింపు (780) చేశారని, ఎంబీబీఎస్ సీట్లు గతంలో 51 వేలు మాత్రమే ఉండేవని, మోదీ వచ్చాక మెడికల్ సీట్ల సంఖ్యను 1 లక్షా 18 వేలకు పెంచారని అన్నారు. గతంలో 31 వేల %ూ+% సీట్లు మాత్రమే ఉంటే నేడు 74 వేలకుపైగా సీట్లు అందుబాటులోకి తీసుకొచ్చారని వివరించారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, జి జి హెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, డి ఎం హెచ్ ఓ వెంకటరమణ పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా కల్వర్టు..!

**- తరచూ ప్రమాదాలు వాహనదారులకు ఇబ్బందులు**

**- నర్మాల డబల్ బెడ్ రూమ్ సమీపంలో దెబ్బతిన్న కల్వర్టు.**

**- పట్టింపులేని అధికారులు**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల మానేరు క్యాంపు దగ్గర దుబ్బాక - కామారెడ్డి ప్రధాన రహదారిపై డబల్ బెడ్ రూమ్ సమి పాన కెనాన్ పై కల్వర్టు దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు వరదనీటి తాకిడితో ఈ కల్వర్టు లో భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో కొత్తపల్లి దుబ్బాక మాచారెడ్డి కామారెడ్డి వెళ్లే వాహన దారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నిత్యం అధికారులు ప్రజా ప్రతినిధులు రాకపోకలు సాగించే ఈ రోడ్డుపైన పాడైన కల్వర్టు మరమ్మతులకు నోచుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు మరమ్మతులు చేయించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# యువకుని ఆత్మహత్య

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన ఊట్ల పవన్ కళ్యాణ్(25) అనే యువకుడు అదే గ్రామంలో టెంట్ హౌస్ లో పని చేసుకొంటూ ఉండేవాడు. గత కొంత కాలంగా మద్యానికి బానిసై పనికి వెళ్లకుండా ఉండడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడముతో మనస్థాపానికి గురై శనివారం రాత్రి ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి ఆదివారం తెలిపారు.

# భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**- వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగిస్తే కఠిన చర్యలు**

**- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, యూరియా అక్రమ రవాణా నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సర్ఫరాజ్ అహ్మద్ ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల వల్ల గండ్లు పడే అవకాశం ఉన్న చెరువులను ముందుగానే గుర్తించాలని అన్నారు. జలాశయాలను నీటి నిలువలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసర సమయాల్లో ఆపద మిత్ర వాలంటీర్లను అందుబాటులో ఉంచాలన్నారు. యూరియా అక్రమ రవాణా జరగకుండా, వ్యవసాయేతర అవసరాలకు వినియోగించకుండా నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. గోదాముల్లో నిలువలు పరిశీలించాలని, నిల్వల వివరాలు బోర్డులో పేర్కొని టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా తీసుకెళ్లే రైతుల వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా అధికారులు యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. యూరియాను అవసరానికి మించి వినియోగిస్తున్నారని, దీనివల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయం పట్ల రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గత సంవత్సరం డెంగీ, మలేరియా కేసులు ఎక్కడ ఎక్కువ నమోదయ్యాయో ఆ ఏరియాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల మందుల నిల్వలు అందుబాటులో ఉంచాలని, ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని, ఇంటింటికి ఆరోగ్య సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే మాట్లాడుతూ వరద విపత్తుల సాయం కోసం కలెక్టరేట్, మున్సిపల్ కార్పొరేషన్ వద్ద 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లను అలర్ట్ గా ఉంచామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 7 డెంగ్యూ, 1 మలేరియా కేసులు నమోదయ్యాయని తెలిపారు. జిల్లాలో సాధారణ సగటు వర్షపాతం 339.1 కాగా 371.7 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదయిందని తెలిపారు. లోయర్ మానేరు జలాశయంలో 24 టీఎంసీల కెపాసిటీ కి గాను 6.49 టిఎంసిల నీటి నిల్వ ఉందని, 1000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉందని తెలిపారు. జిల్లాలో కోళ్ల ఫారాలు, పరిశ్రమలలో యూరియా అక్రమ వినియోగంపై తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ మహేశ్వర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పెరిగిన చెట్లతో నిత్యం రోడ్డు ప్రమాదాలు

**- ప్రమాదాలకు నిలయంగా రాజారాంపల్లి- గోదావరిఖని రహదారి**

**- పట్టించుకోని అధికారులు**

**సూర్య ఎండపల్లి**



రాజరాంపల్లి గోదావరిఖని రహదారి ప్రమాదాల కు నిలయంగా మారింది. ఈ రోడ్డు పై తరచూ వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతూ ఆసుపత్రి పాలవుతున్నారు. రాజారాం పల్లి నుండి. పాత గూడూరు ,సూరారం, మారేడుపల్లి, ఉండేడ , వేమునూరు గ్రామాల మధ్య హరితహారం లో భాగంగా నాటిన మొక్కలు ఏపుగా పెరిగి రోడ్డు మీదకి, మూల మలుపుల వద్ద గుబురు గా పెరగడంతో అటు గా వచ్చే వాహన చోదకులకు వాహనం కనబడక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో మారేడుపల్లి చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద, ముంజంపల్లి గ్రామానికి వెళ్ళే మూలమలుపు వద్ద మారేడుపల్లి, గ్రామాల మధ్యలో రోడ్డు ప్రమాదాల బారినపడి వాహన చోదకులు కాలు చేతులు విరిగి వికలాం గులుగా మారిన ఘటనలు అనేకం, గతంతో మారేడుపల్లి, ఉండేడ, వేమునూరు గ్రామాలో మధ్యలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకొని వాహన చోదకులు మృతి చెందారు. ముంజంపల్లి మూల మలుపు నుండి వాహనాలు అధిక వేగంతో రావడంతో మూల మలుపు వద్ద ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ రహదారి పై వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి ,అధికారులు ఆయా గ్రామాల పరిధిలో ప్రత్యేకాధికారులు రోడ్డు ప్రమాదాల నివారణకు ఏపుగా పెరిగిన చెట్లను తొలగించాలని, మూల మలుపుల వద్ద వేగ నియంత్రణ లను నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

# సీసీ రోడ్డు డ్రైనేజీల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో సీసీ రోడ్డు డ్రైనేజీలు పనులను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదివారం పరిశీలించారు. 16,17 వార్డులలో పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని పనులు నాణ్యతంగా ఉండేలా పాటించాలని అధికారులకు ఆదేశించారు.అదేవిధంగా వర్షాలు ఎక్కువ పడనున్నందున డ్రైనేజీలలో చెత్త డబ్బాలు ప్లాస్టిక్ కవర్స్ లాంటివి ఎక్కడైనా ఉన్నట్లయితే వెంట వెంటనే తీయించి శుభ్రం చేయిం చాలని వర్షపు నీరు అక్కడక్కడ నిలిచినట్లయితే ఆయిల్ బాల్స్ వేయించాలి పిచ్చి మొక్కలు ఉన్నట్లయితే తీయించాలి సైనిటైజర్ చేయించాలి పరిసరాల పరిశుభ్రత పాటించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ అధికారి స్పందన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి చెబుతాం

## - బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్

**సూర్య, వీణవంక**

కాంగ్రెస్ పార్టీ లోగడ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రావడం కోసం 6 గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి చెబుతామని బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ తెలిపారు. బిజెపి వీణవంక మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను ఆదుకుంటామని కాంగ్రెస్ మాయమాటలు, అబద్ధాలు చెప్పి ప్రజానీకాన్ని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒక్కటి సక్రమంగా అమలైంది తప్ప, మిగతా ఏ ఒక్కటి అమలు కాలేదని ఆయన



ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీవన్నీ ఉద్దెర ముచ్చట్లనే విషయం ప్రజలందరికి అర్థమైందని, మాటల గారడితో ప్రజలను మోసగించడం కాంగ్రెస్ కు చెల్లిందన్నారు. ప్రస్తుతం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం మళ్లీ కాంగ్రెస్ సర్కార్ లబ్ధి పొందడానికి కుటిల ప్రయత్నాలు, రాజకీయాలు మొదలు పెట్టిందని అన్నారు. జరగబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు దిమ్మదిరిగే ఫలితాలు అందిస్తారని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శ నర్సింహా రాజు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమరయ్య, గొట్టుముక్కల సంపత్ రావు, అడిచర్ల రాజు, గొడుగు వినోద్, దాసరి భాస్కర్, ముత్యాల రవీందర్, దాట్ల వీరస్వామి, రామిడి తిరుపతి రెడ్డి, మడికొండ వెంకన్న, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్, ఉడుత కుమార్, వెంకటేష్, లింగారెడ్డి, కూరపాటి కుమారస్వామి, మధునయ్య, రాజు, మోటం శీను, యాదగిరి, గోపి, శ్రీనివాస్ రెడ్డి, సదానందం, నాగరాజు, శ్రీనివాస్, ఓదెలు, రాజు, తోడేటి శ్రీనివాస్, వివిధ మోర్చాల అధ్యక్షులు, నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, బూత్ కమిటి అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ కళాశాలలో ఐటీ శిక్షణను పరిశీలించిన టిసిఎస్ అధిపతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలతో ప్రతిష్టాత్మకమైన ఐటీ దిగ్గజ కంపెనీ టిసిఎస్ చేసుకున్న ఒప్పందం మేరకు శిక్షణను న్యూ ఢిల్లీకి చెందిన టిసిఎస్ అధిపతి ఇందిరా బసు మౌఖిక శిక్షణను తిలకించారు. ఒప్పందం ప్రకారం కళాశాలకు చెందిన వంద మంది విద్యార్థులకు 20 వారాల పాటు టిసిఎస్ శిక్షణ ఇచ్చి అనంతరం ఐటి కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించనుంది. కళాశాలలోని వసతులు, శిక్షణ జరుగుతున్న తీరును పరిశీలించేందుకు టిసిఎస్ అధిపతి న్యూఢిల్లీ నుంచి వచ్చి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించి ప్రతిభ కలిగిన వంద మందిని ఎంపిక చేశామన్నారు. వీరికి 20 వారాల పాటు




శిక్షణ ఇస్తామని ఇందిరాబసు చెప్పారు. వారంలో ఐదు రోజులు ఆన్లైన్ ద్వారా శిక్షణ ఉంటుందని, ప్రతి శనివారం మౌఖికంగా తరగతులు నిర్వహిస్తామన్నారు. ఆన్లైన్ ద్వారా జరిగే బోధనలో ఎదైనా సందేహాలు ఉంటే సంబంధిత సబ్జెక్టు నిపుణులకు ఫోన్ చేసి తీర్చుకునేందుకు సైతం ప్రత్యేక సమయం కేటాయించినట్లు చెప్పారు. 18 వారాల పాటు లెర్నింగ్ ఇవ్వడం జరుగుతుందని, మిగతా రెండు వారాలు పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి ఐటీ కంపెనీలో ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణలో ఉన్న ప్రతి విద్యార్థి వద్దకు ఇందిరాబసు వెళ్లి మాట్లాడారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. రెండు హాస్టల్ లోకి వెళ్లి సైతం విద్యార్థులకు శిక్షణలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణను సులభంగా అర్థం చేసుకునేందుకు అనుసరించే విధానాలను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్, టిసిఎస్ ప్రోగ్రాం మేనేజర్ సుబోత్చంద్ర, సబ్జెక్టు నిపుణులు సిమాంటిసేన్, ఆపరేషన్ లీడర్ వంశీ, ప్రాజెక్ట్ మేనేజర్ రఘువీర్, భోదకులు రవితేజ, త్రినాధ్, కళాశాల సిఎస్ఇ విభాగ అధిపతి డాక్టర్ తిరుపతి, కళాశాల పరిపాలనాధికారి సుమన్, అధ్యాపకులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన అమెరికా నివాసి

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన జాంగిర్ రాయికల్ పట్టణంలోని కోరుట్ల క్రాసింగ్ వద్ద రోడ్డు పక్కన గల ఓ కూలీపోయిన ఇంటిలో కుటుంబ సభ్యులతో అద్దెకు నివసిస్తున్నాడు. ఆదివారం జాంగిర్ మరణించడంతో దహన సంస్కారాలు జరిపేందుకు ఖర్చులకు చిల్లి గవ్వ లేదనే విషయం తెలుసుకున్న అమెరికా నివాసి అనుప్ రెడ్డి స్పందించి స్థానిక ఐ కేర్ ఫౌండేషన్ (ఎన్జీవో) నిర్వాహకులు నాగిరెడ్డి రఘుపతి ద్వారా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

## పదోన్నతి పొందిన డాక్టర్ రాజ మోహన్ కు సన్మానం

**సూర్య, హుజురాబాద్**

మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన హుజురాబాద్ పట్టణం లోని గాంధీ నగర్ కు చెందిన డాక్టర్ బొరగాల రాజమోహన్ ను ఆదివారం హుజురాబాద్ లో ఘనంగా సన్మానించారు. ఎంతో మందికి వైద్యపరంగా సేవలందించిన రాజమోహన్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు వేల్పుల రత్నం, మట్టెడ ప్రకాష్, బొడిగే మల్లయ్య, బొరగాల మొగిలి, మిడిదొడ్డి సంపత్, కనకం వెంకటస్వామి, ఎర్ర కుమార్, బొరగాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, హుజురాబాద్**

ఇటీవల విద్యుదాఘాతంతో నాగా ర్జున డైరీ లో కాంట్రాక్ట్ పద్ధతిలో ఆటో ట్రాలీ డ్రైవర్ గా పని చేస్తున్న మూల రాకేష్ కుటుంబానికి నాగార్జున డైరీ అధినేత పుల్లూరు ప్రభాకర్ రావు లక్ష రూపాయల చెక్కును డైరీ అధికారుల ద్వారా ఆదివారం అందించారు. డైరీలో పని చేస్తున్న ఉద్యోగులకు సాధారణ భీమా చేయించామని, దాని ద్వారా కూడా మరో 40 వేల రూపాయలు వస్తాయని, ఆ డబ్బులు కూడా కుటుంబానికి అందిస్తామని డైరీ సీఈవో కృష్ణ ప్రసాద్, ఏజీఎం ఆకునూరి సుధాకర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరీ మేనేజర్లు శ్రీనివాస్, సంతోష్, రాహుల్, సూపర్ వైజర్లు బొడిగే నరేష్, స్వామి, మాజీ సర్పంచ్ సంపత్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల దాతృత్వం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన మడికొండ సంపత్ భార్య రెండు నెలల క్రితం క్యాన్సర్ అనే మహమ్మారి వ్యాధితో మృతి చెందింది. వీరికి ఇద్దరు కుమార్తెలు కలరు. విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ చల్లూరు హైస్కూల్ 1997- 98 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన మిత్రులు మిత్ర ఫౌండేషన్ తరపున సహాయంగా 35 వేల రూపాయలు కలెక్ట్ చేసి ఆదివారం మడికొండ సంపత్ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారు. అదే విధంగా దూడం సదానందం తండ్రి, గొడుగు శంకర్ తండ్రి, చుక్క సదయ్య కుమారుడు ఇటీవల మరణించడం జరిగింది. కావున ఇరువురి కుటుంబాలకు మిత్ర ఫౌండేషన్ తరపున కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు ముత్యాల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ ఉమర్, జాయింట్ సెక్రెటరి నేరెళ్ల సతీష్, కేశెట్టి జగన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పెద్ది విశ్వనాథరెడ్డి, నేదురు సమ్మయ్య, దూడం సదానందం, వేల్పుల రమేష్ లు పాల్గొన్నారు.




## నిఘా నేత్రాలకు విరాళాలు అందజేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలో నిఘా నేత్రాల ఏర్పాటుకు విరాళాలు అందజేసి ఆర్థిక చేయూతను అందించాలని ఎస్ఐ ఆవుల తిరుపతి కోరగా మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక - తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పిటిసి మాడ వనమాల - సాధవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయభాస్కర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రాయిశెట్టి లత - శ్రీనివాసులు కలిసి రూ. 50 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా నేరాల నియంత్రణకు ఉపయోగపడే సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన మాజీ ప్రజాప్రతినిధులు, సింగిల్ విండో చైర్మన్ ను ఎస్ఐ ఆవుల తిరుపతి అభినందించారు.

## జేఎన్టీయూ లో ప్రశాంతంగా ముగిసిన సర్వే పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన లైసెన్స్ సర్వే పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. రెండు నెలల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న 112 మంది విద్యార్థులకు గాను 89 మంది హాజరు కాగా 23 మంది గైర్హాజరయ్యారు. ఉదయం థియరీ, సాయంత్రం ప్లాటింగ్ పరీక్ష జరిగింది. పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వేణు పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగిరి ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నోడల్ అధికారిగా సర్వేకు చెందన అసిస్టెంట్ డైరెక్టర్ బి.శ్రీనివాసులు, డిప్యూటీ నోడల్ అధికారిగా రామగిరి తహసీల్దార్ పి.సుమన్, పరిశీలకులుగా పెద్దపల్లి జిల్లా ట్రెజరీ అధికారి కొండ కరుణాకర్, ఇంచార్జి చీఫ్ సూపరింటెండ్ బాలనాగమణిల ఆధ్వర్యంలో పరీక్షలు జరిగాయి.



## స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

**సూర్య సారంగాపూర్**

రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు అన్నారు. ఆదివారం సారంగాపూర్ మండలంలోని బట్ట పెల్లి ఎంపిటిసి పరిధిలోగల పోతారం, బట్టపెల్లి ,గణేష్ పల్లి గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు ఐక్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు దోహదపడాలన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం కార్యకర్తలకు ఏ చిన్న సమస్య వచ్చి నా అండగా ఉంటుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సాగి సత్యం రావు,మాజీ సర్పంచ్ బైరి మల్లేశం యాదవ్,గుర్రపు స్వామి, కోల శ్రీనివాస్,నాయకులు లింగం మల్లేశం, అల్లేపు రాజయ్య, నర్సింగం, రవి,మల్యాల గంగారెడ్డి,ప్రకాష్,మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**సూర్య కరీంనగర్**

మాధవ సేవా సమితి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో స్థానిక కట్టరాంపూర్, గౌతమి నగర్లోని ఎస్సీ, ఎస్టీ బస్తీలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బస్తీలోని అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు,అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు.ప్రస్తుతం వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, పరిసరాల పరిశుభ్రతపై స్థానిక నివాసితులకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో మొత్తం 76 మంది తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకున్నారు. కార్యక్రమం స్థానిక బస్తీ కమ్యూనిటీ హాల్లో జరిగింది.ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రవర్తుల రమణాచార్యులు వైద్య బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సప్తఋషి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.